# వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు



కేతేపల్లి : బండపాలెంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- రామచంద్రపురంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

కట్టంగూర్, అక్టోబర్ 27 : వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 50మంది నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారిలో మహేశ్వరం వెంకన్న, మహేశ్వరం రవి, దొడ్డి శ్రీను, దండు యాదయ్య, నర్సింహ, మహేశ్వరం అంజయ్య, చంద్రశేఖర్, రేకల యాదయ్య, నర్సింహ, శేఖర్, హరి, రామస్వామి, మురళి ఉన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నీలం గణేశ్, అనంతుల సతీశ్, ముక్కెర నాగరాజు, సాయికుమార్, సాయిలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

కేతేపల్లి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బండపాలెం గ్రామంలో వివిధ పార్టీల కార్యకర్తలు 50మంది ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో విద్యా కమిటీ చైర్మన్ మాతంగి విజయ్, మాతంగి అనితాసైదులు, ఎన్.సుందర్, భాస్కర్, సుధాకర్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, వంగూరి జయమ్మ, గోలి మంజులావేణుమాధవరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్నేనిగూడెం మాజీ సర్పంచ్ రూపాని గంగయ్యతో పాటు వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాలకు చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామ కమిటీ, బూత్ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమణి, గ్రామశాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, నర్ర నర్సింహ, కార్యదర్శులు పిట్ట మహేందర్ రెడ్డి, గంగాదేవి జంగయ్య, ధర్నె భాస్కర్ పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- మంత్రి కేటీఆర్ పిలుపు



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గుర్వయ్యయాదవ్, పక్కన ఎమ్మెల్యే భగత్, మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్

నిడమనూరు, అక్టోబర్ 27 : నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. బీఆర్‌ఎస్ నాయకుడు కట్టెబోయిన గుర్వయ్యయాదవ్ శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో కలిసి హైదరాబాద్‌లో కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ సాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ గెలుపునకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధిని గడపగడపకు వివరించి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిష్టాత్మకంగా పని చేయాలని కోరారు. గుర్వయ్య యాదవ్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు.



కాంగ్రెస్, బీజేపీ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ లింగయ్యయాదవ్

# బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్
- బైరవునిబండ గ్రామస్తులు బీఆర్‌ఎస్‌లో చేరిక



శాలిగౌరారం : గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, అక్టోబర్ 27 : బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని బైరవునిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ ఈదులకంటి రేణుకాజానయ్యతో పాటు మరో 10కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, మాజీ అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్త శంకర్‌రెడ్డి, ఏమిరెడ్డి నర్సిరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదులకంటి యాదయ్య, దండ నర్సిరెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డి వెంటే సూర్యాపేట ప్రజలు

- ఈ ఎన్నికలో విపక్షాలకు డిపాజిట్లు గల్లంతు
- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్
- పెన్‌పహాడ్ నుంచి 100మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 27 : సూర్యాపేటను అన్ని విధాలా అభివృద్ధి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి వెంటే సూర్యాపేట ప్రజలు ఉన్నారని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమక్షంలో పెన్‌పహాడ్ మండలం నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన సుమారు 100మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలనలోనే జరిగిన అభివృద్ధిని ప్రజలంతా ఆనందంగా ఆస్వాదిస్తున్నారన్నారు. నిరంతర అభివృద్ధి పాలన బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ప్రజలంతా నమ్ముతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఇస్తున్న నెరవేర్చలేని హామీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. అందుకే ఈ ఎన్నికలో విపక్షాలకు డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఈ ఎన్నికలో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అద్భుతమైన ప్రజాదరణతో ఇప్పటికే ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి సీఎంగా కేసీఆర్, మంత్రిగా జగదీశ్ రెడ్డిలు హ్యాట్రిక్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో పొదిల వెంకట రాంనర్సయ్య, దుర్గారావు, లక్ష్మీనారాయణ, తోట కృష్ణ, తోట అశోక్, పొదిల సుదర్శన్, పొదిల కొండల్, శ్రీను, ప్రవీణ్, ప్రేమ్, శ్రీనివాస్, వెంకటదుర్గ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు తూముల ఇంద్రసేనారావు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మాది కృష్ణ పాల్గొన్నారు.

# మునుగోడులో మరోమారు గులాబీ జెండా ఎగురవేద్దాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీజేపీ, సీపీఎం నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు




బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 27 : మునుగోడులో మరోమారు గులాబీ జెండా ఎగిరేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని గుజ్జ, సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బీజేపీ, సీపీఎం కార్యకర్తలు 20మంది ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు లారీ భిక్షం, గంగదేవి సత్తయ్య, నాయకులు బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, జక్కిడి యాదిరెడ్డి, బాకరం వెంకటేశం, రాసాల వెంకటేశం, చిలువేరు కృష్ణయ్య, దూసరి వెంకటేశం, ఉష, రాచకొండ రాజు, ఏర్పుల సైదులు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల చిరంజీవి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- యాద్గార్‌పల్లి కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక



మిర్యాలగూడ రూరల్ : యాద్గార్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 27 : రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు 100మంది ప్రగతి యాత్ర సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో తడకమళ్ల పీఏసీఎస్ చైర్మన్ పాదూరు సంజీవరెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మాశ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిమట ఆంజనేయులు, బీఆర్‌ఎస్ నాయకులు కొండేటి రవి, కొండేటి నాగేందర్, యార శ్రీనివాస్, ఎడ్ల వెంకటేశ్వర్లు, షేక్ సుబానీ, పల్లపు నాగరాజు పాల్గొన్నారు.